క్లుప్తంగా

జగనన్నను మళ్లీ గెలిపించాలి



జి.వెంకటాపురంలో ప్రచారం చేస్తున్న కళావతి

మాకవరపాలెం : ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగనన్న ప్రభుత్వాన్నే గెలిపించాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ సతీమణి కళావతి కోరారు. మండలంలోని జి.వెంకటాపురం పంచాయతీలో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు బండారు గాంధీ, గంగరాజు, వంపాన రమేష్‌తో కలసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్‌తో పాటు అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలన్నారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ కన్వీనర్ రమణ, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ భద్రాచలం, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను పాల్గొన్నారు.

నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకోండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, ఎస్‌ఐ రమణయ్య

కోటవురట్ల : నిజాయితీగా ఉన్నపుడే హక్కులను సాధించుకోగలమని ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు అన్నారు. జైభారత్ ఆధ్వర్యంలో జై భారత్ జస్ట్ ఓట్ ఆంధ్రప్రదేశ్ క్యాంపైన్ పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, ఎస్‌ఐ రమణయ్య పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. జైభారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.రమణ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగకుండా ప్రజలకు మేలు చేసే వ్యక్తులకే నిజాయితీగా ఓటు వేయాలన్నారు. జైభారత్ జైహో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు మాట్లాడుతూ నోటుకి, మద్యానికి ఓటుఅమ్ముకుంటే ప్రశ్నించే హక్కును కోల్పోతామన్నారు. జైభారత్ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరుస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జైభారత్ నాయకులు అర్జునరావు, అనంతకుమార్ పాల్గొన్నారు.

సారా పులుపు ధ్వంసం

పాయకరావుపేట: నక్కపల్లి మండలం చినదొడ్డుగొల్లు శివారులో 1,400 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం చేసినట్టు ఎస్‌ఈబీ సీఐ ఎస్.ధర్మారావు తెలిపారు. సారా తయారీకి డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన బెల్లం పులుపును పారబోశామన్నారు.

అద్దంలా ఆరిల్లోవ రహదారి

- హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే గణేష్
- వందేళ్ల నాటి సమస్యకు నేటితో మోక్షం
- రెండు జిల్లాల ప్రజలకు తొలగిన కష్టాలు



ఆరిల్లోవ అటవీప్రాంతంలో తారురోడ్డు వేసిన దృశ్యం



గతంలో రోడ్డు దుస్థితి (పాతచిత్రం)

గొలుగొండ: అనుకున్న హామీ నెరవేర్చాం. ఒకటి.. రెండు.. పది.. యాభై ఏళ్ల సమస్య కాదు. ఏకంగా వందేళ్ల నాటి సమస్యకు నేటితో ప్రజలకు విముక్తి కలిగింది. పట్టువదలని విక్రమార్కుడిలా...రోడ్డు పనుల కోసం ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ చేసిన కృషి ప్రజల మన్ననలు అందుకుంటోంది. నిన్ను చూసి నలభై ఏళ్ల రాజకీయ అనుభవం, మంత్రి పదవులు చేసిన టీడీపీ సీనియర్ నాయకుడు అయ్యన్నపాత్రుడు సిగ్గుపడాలి.. అలాగే కేవలం ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసి గొలుగొండ ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చడం గొప్ప విషయం అంటూ ప్రజలు ఎమ్మెల్యే గణేష్‌కు నీరాజనం పడుతున్నారు. ఎన్నికలకు ఒక్కరోజు ముందైనా సరే ఆరిల్లోవ అటవీప్రాంతంలో రోడ్డు వేసి చూపిస్తానని గత ఎన్నికల్లో ఇచ్చిన మాట నేటితో నీ మాట నిలబెట్టుకున్నావంటూ అభినందిస్తున్నారు. నర్సీపట్నం-కృష్ణదేవిపేట ప్రధాన రహదారి మార్గంలో ఆరిల్లోవ అటవీప్రాంత ఉంది. దీంతో సుమారు 4 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణకు నోచుకోలేదు. దీంతో ఈ దారిలో ఒక్కడో చోట తరుచూ ప్రమాదాలు జరిగేవి. ఇప్పటి వరకూ ఈ దారిలో 50కిపైగానే మరణాలు జరిగాయి. వందల సంఖ్యలో క్షతగాత్రులుగా మారారు. రోడ్డు విస్తరణకు అటవీశాఖ నుంచి అభ్యంతరాలు ఉండడంతో ఏ నాయకుడు ఈ రోడ్డువైపు కన్నెత్తి చూడలేదు.

పట్టు వదలని విక్రమార్కుడు.. ఎమ్మెల్యే గణేష్

2019 ఎన్నికల సమయంలో గొలుగొండ మండల పర్యటనలో ఎమ్మెల్యే గణేష్ ఎన్ని కష్టాలు వచ్చినా సరే రోడ్డు విస్తరణ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అన్నట్టుగానే ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాది నుంచి ఈ సమస్యపై దృష్టి పెట్టడం జరిగింది. ముందుగా అటవీ, ఆర్‌అండ్‌బీ, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి సలహాలు ఇవ్వాలని కోరగా, అటవీ ప్రాంతంలో రోడ్డు వేయడం చాలా కష్టమని దీనికి అనేక నిబంధనలు ఉన్నాయని అధికారులు తెలిపారు. దీంతో ఆయన సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముందుగా రోడ్డు విస్తరణకు గొలుగొండ మండలంలో ప్రభుత్వ భూమి కేటాయించాలని అటవీశాఖ తెలపగా 2023లో పాకలపాడు రెవెన్యూ పరిదిలో ఐదెకరాల ప్రభుత్వ భూమి అటవీశాఖకు కేటాయించడం జరిగింది. రోడ్డు విస్తరణలో భాగంగా చెట్ల నరికివేత, మొక్కల పెంపకం కోసం మరో రూ.49 లక్షలు అటవీశాఖకు బదలాయింపు చేశారు. అంతేకాక రోడ్డు నిర్మాణం కోసం సీఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రూ.6 కోట్లు మంజూరు చేశారు. దీంతో గత ఏడాది చివరిలో రోడ్డు మొదటి దశ పనులు పూర్తి చేశారు. ఇపుడు తుది దశ పనులు జరుగుతున్నాయి.

పచ్చనేతల మోకాలడ్డు...

అన్ని అనుమతులు తీసుకువచ్చి రోడ్డు ప్రారంభం చేసిన నాటి నుంచి టీడీపీ నేతలు ఓర్వలేక ఎన్ని అడ్డంకులు సృష్టించారు. అటవీశాఖ పరిధి దాటి రోడ్డు వేస్తున్నారని తప్పుడు ఫిర్యాదులు చేశారు. అనుమతుల ప్రకారమే రోడ్డు వేయగా ఓర్వలేని పచ్చ నేతలు కక్షపన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో రోడ్డు వేస్తుంటే నాణ్యత లేదని జిల్లా ఆర్‌అండ్‌బీ శాఖకు ఫిర్యాదులు చేయగా క్వాలిటీ కంట్రోల్ అధికారులు పర్యవేక్షించారు. అయ్యన్న తీరుపై జనం మండిపడుతున్నారు. ఆరిల్లోవ రోడ్డు విషయంలో నీకు చేతకాని పని ఎమ్మెల్యే గణేష్ చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని అంటున్నారు.

సీఎం జగనన్న కృషితోనే



సీఎం జగనన్న దృష్టికి ఈ సమస్య పదేపదే తీసుకెళ్లాం. ఆయన ఎంతో శ్రద్ధ తీసుకుని నిధులు, అటవీశాఖ అనుమతులు మంజూరు చేయడంతో ఈ రోడ్డు పనులకు విముక్తి కలిగింది. గొలుగొండ ప్రజలకు ఈ రోడ్డు చాలా అవసరం. దీనికి సహకరించిన అధికారుల కృషి కూడా ఉంది. మాట ఇచ్చిన ప్రకారం రోడ్డు వేయడం జరిగింది. జగనన్న ప్రభుత్వంలో ఆరిల్లోవ రోడ్డు వేయడం చాలా ఆనందంగా ఉంది.

పెట్ల ఉమాశంకర్ గణేష్, ఎమ్మెల్యే నర్సీపట్నం

జగనన్నతోనే సంక్షేమం.. కలకాలం



గొట్టివాడ శివారున భారీగా తరలివచ్చిన మహిళలతో ఎమ్మెల్యే అభ్యర్థి జోగులు



టి.జగ్గంపేటలో ఎమ్మెల్యే అభ్యర్థి జోగులుకు హారతి ఇస్తున్న గ్రామస్తులు

కోటవురట్ల : 'అమ్మా ఈ ఐదేళ్లలో జగనన్న పాలనను చూశారు. ఆయన ఆప్యాయతను చవి చూశారు. అవ్వా తాతలపై ఆయన చూపించిన ప్రేమాభిమానాలు ఎంతగా ఉంటాయో అందరికీ తెలుసు..చిన్న అవకాశం వచ్చినందుకే చంద్రబాబు తన స్వార్థపు బుద్ధిని చూపించి అవ్వాతాతలపై కక్ష కట్టి పింఛను డబ్బులు సక్రమంగా అందకుండా చేశాడు. చంద్రబాబు బూటకపు మేనిఫెస్టోను నమ్మి పొరపాటున ఓటేస్తే పేదలను ముప్పుతిప్పలు పెడతాడు..' అని పాయకరావుపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు ఓటర్ల దృష్టికి తీసుకొచ్చారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని చూసి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని కోరారు. మండలంలోని రాజుపేట, రామన్నపాలెం, కె.గొట్టివాడ, పి.గొట్టివాడ, చౌడువాడ, టి.జగ్గంపేట, తిమ్మాపురం, అల్లుమియ్యపాలెం, గూడెపులోవ, రామచంద్రపురం, పందూరు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండే ఎండలను సైతం లెక్కచేయక ప్రజలు ఆయన వెంట ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని పారదర్శకంగా అందించారు కాబట్టే సంక్షేమాన్ని చూసి మాత్రమే ఓటు వెయ్యాలని జగన్ కోరుతున్నారన్నారు. దేశంలో ఎవరూ కూడా ఇలా ధైర్యంగా ఓటు అడగలేదన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు ఎలా దోచుకున్నారో అందరికీ తెలుసన్నారు. ఇపుడు జగన్ ప్రభుత్వంలో ఎటువంటి అవినీతికి తావులేకుండా ఉన్న ఊళ్లోనే ప్రజలకు సమస్త సేవలు అందుతున్నాయన్నారు. ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు మాట్లాడుతూ చంద్రబాబులా ప్రజలను మోసగించడం తెలియదని, కచ్చితంగా అమలు చేయగలిగిన పథకాలనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో పెట్టారన్నారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కంబాల జోగులు, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ రామచంద్రరాజు, జెడ్పీటీసీ ఉమాదేవి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కుమారరాజా, అనకాపల్లి జోన్ ఎస్సీ సెల్ ఇన్‌చార్జ్ కంబాల సందీప్, పార్టీ నాయకులు సిద్దాబత్తుల సత్యనారాయణ, ఆర్ఎస్ సత్యనారాయణరాజు, నారాయణమూర్తిరాజు, ఆర్ఎస్ విజయ్, శింగంపల్లి కిషోర్, శ్రీపతిరాజు, పారుపల్లి శ్రీను, భూషణం, చీకట్ల వెంకట్, చిన్న, ఈశ్వరరావు, చంటి, దొడ్డి రమేష్, బాలేపల్లి సత్యనారాయణ, రవి, శానాపతి రామునాయుడు, అప్పారావు, సాయి, కొమారు రమణ, ఎంపీటీసీలు యల్లపు గీతా గాయత్రి, పెట్ల రాంబాబు, సర్పంచులు గోపాలకృష్ణ, రమణ, పైల శివరామ్, కొరుప్రోలు శివకుమార్, చీకట్ల జగదీష్ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి



పెంటకోట గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు



పాయకరావుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పాయకరావుపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు మద్దతిచ్చి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అన్నారు. పెంటకోట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాయకరావుపేటలో పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, అమ్మ ఒడి, ఆసరా, కాపు నేస్తం, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీ, నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్య శ్రీ , రైతు భరోసా, వలంటీర్ల ద్వారా ఇంటింటికీ పింఛన్ల పంపిణీ వంటి కార్యక్రమాలు కొనసాగాలంటే సీఎంగా మళ్లీ జగనన్నే రావాలన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కంబాల జోగులు, ఎంపీగా బూడి ముత్యాల నాయుడుని గెలిపించుకోవాలన్నారు. ప్రచార కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమల్లేశ్వరరావు, పాయకరావుపేట పట్టణ అధ్యక్షులు ధనిశెట్టి మహేష్, పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పెంటకోట సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ, ఉపసర్పంచ్ చిక్కాల బాబు, పట్టణ యూత్ అధ్యక్షుడు పిరాధి రాజు, వార్డు సభ్యులు జగతా శ్రీను, నాయకులు కేశనకుర్తి సత్తిబాబు, నాగసూరి, నెలపర్తి నాగరాజు, తులసి, వీరబాబు, సురేష్ పాల్గొన్నారు.

ముస్లిం గ్రామాల్లో విస్తృత ప్రచారం



ముస్లిం సోదరులను ఓటు అడుగుతున్న మాజీ ఎంపీపీ శారదాకుమారి

ఎస్.రాయవరం : గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచార హోరెత్తిస్తున్నారు. మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ కంబాల సందీప్ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఏడు ముస్లిం గ్రామాల వారిని శనివారం కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులును గెలిపించేందుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని కోరారు. అదే క్రమంలో మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గట్టెం పర్వతాలు, కుర్రా కాశి, లక్కోజు ఆదిమూర్తి ఉన్నారు.

హోరెత్తిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం



నక్కపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

నక్కపల్లి: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. వైస్ ఎంపీపీ వీసం నానాజీ, ఉప సర్పంచ్ వీసం నానాజీల ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం కొత్తపేట, బండారు పేట, అద్దాల వీధి, ఎస్సీ కాలనీ, రెల్లికాలనీ, రాజీవ్‌నగర్‌కాలనీ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కుటుంబానికి మంచి పట్టుంది. శనివారం వీసం నానాజీ, వీసం రాజు, వీసం శ్రీనులతో పాటు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు ప్రచారం చేశారు. అల్లాడ కొండ, ముద్దా శ్రీను, జి.బంగార్రాజు, కె.నానాజీ దుర్గాప్రసాద్, సత్తిబాబు, తుమ్మాకల్పన, మాడెం రాజు, దేశెట్టి నాగు, కర్రిబాబ్జి ప్రచారం చేశారు.

బాబు మోసకారి... జగన్ సంక్షేమ సారథి

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



ఎమ్మెల్యే వెంట ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు




ఎల్లవరంలో ఎమ్మెల్యే ప్రచారానికి హాజరైన జనం

గొలుగొండ : ప్రజలను మోసం చేసి ఎలాగైనా మళ్లీ అధికారంలోనికి రావడానికి చంద్రబాబు నాయుడు నానా పన్నాగాలు పన్నుతున్నారని, వీటిని ప్రజలు నమ్మవద్దని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. ఆయన శనివారం మారుమూల గిరిజన గ్రామ పంచాయతీ అయిన కసిమితో పాటు కొత్త ఎల్లవరం, గుండిపాల, రావణాపల్లి, కొమిర, ఏటిగైరంపేట పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు ప్రజలను మోసం చేసి అధికారంలోనికి రావడం కోసం చాలా ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ ప్రజలు వీటిని నమ్మడం లేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు తూచ తప్పక అమలు చేసి దేశంలో మంచి ముఖ్యమంత్రిగా పేరు సాధించారన్నారు. నర్సీపట్నంలో సీనియర్ నాయకుడుగా చెప్పుకుంటున్న అయ్యన్న ప్రజలకు ఎటువంటి మేలు చేయలేదన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం అభివృద్ధికి సీఎం రూ.1700 కోట్లు మంజూరు చేయడంతో ఈ రోజు అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆరిల్లోవ రోడ్డు వేయడం వల్ల గొలుగొండ మండల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు. అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడు, నర్సీపట్నం ఎమ్మెల్యేగా పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రచారంలో జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపీపీ జి.మణికుమారి, పార్టీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణ

నర్సీపట్నం : ఎన్నికల కమిషన్ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్.వి.జయరాం ఎన్నికల నిర్వహణ సిబ్బందికి సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే రెండవ విడత శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఎలక్షన్ కమిషన్ చాలా సీరియస్‌గా ఉందన్నారు. పోలింగ్ సమయంలో పొరపాట్లు తలెత్తకుండా ఉండేందుకు వీలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు పోలింగ్ శాతాన్ని ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా పీడీఎంఎస్ యాప్‌ను ఎలక్షన్ కమిషన్ అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. యాప్ నిర్వహణపై పీవో, ఏపీవోలు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈవీఎంలు, వీవీప్యాడ్‌లు వినియోగంపై రిసోర్స్‌పర్సన్‌లు సిబ్బంది అవగాహన కల్పించారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలను ఏవిధంగా సీల్ చేయాలన్నదానిపై క్షేత్రస్థాయి అవగాహన కలిపంచారు. ఈ శిక్షణ తరగతుల్లో 286 మంది సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాన్ ప్రచారానికి మేము సైతం...



రాజీనామా చేసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వలంటీర్లు

ఎస్.రాయవరం : మండల కేంద్రంలో రెండు సచివాలయాల వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి శనివారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అవ్వాతాతలను చంద్రబాబు ఎన్నికల పేరుతో రెండు నెలలుగా పెట్టిన ఇబ్బందులు గుర్తించారా? ఐదేళ్లుగా ఇంటి వద్దకు పింఛను పంపించే జగన్‌బాబు ప్రభుత్వాన్ని మరోమారు గెలిపించుకుంటే పింఛనుతో పాటు అన్ని పథకాలు ఇంటివద్దకు మళ్లీ మేమే తెస్తామని వివరించారు.